మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 88 మంగళవారం , జనవరి 21-2025, పేజీలు - 4 వెల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## విద్యార్థులకు కిడ్డి బ్యాంకు అవగాహన

### ✦ ది ఆదర్శ్ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిడ్డి బ్యాంకు అవగాహన కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//సికింద్రాబాద్: సికింద్రాబాద్ (బోయినపల్లి ):- ది ఆదర్శ్ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ బోయినపల్లి శాఖ ఆధ్వర్యంలో సెయింట్ పీటర్స్ హై స్కూల్ విద్యార్థులకు కిడ్డి బ్యాంకు ద్వారా దాని యొక్క ప్రాముఖ్యత గురించి తెలియ జేయు ఉద్దేశ్యం తో సదరు బ్యాంకు శాఖ నుండి మేనేజర్ కె.బ్రహ్మానందం, సహాయ మేనేజర్ పి. వెంకటేశము సందర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇప్పటి నుంచే క్యాష్ మేనేజమెంట్ విధానము అలవర్చుకోవాలని అందులో భాగంగానే విద్యార్థులకు వారి బంధువులు, మిత్రులు పండుగకు, ఫంక్షన్స్ లకు ఇచ్చే డబ్బును



వృధాగా ఖర్చు చేయకుండ బ్యాంకు లో దాచుకోవాలని, అది పెద్ద మొత్తములో ఏర్పడి భవిష్యత్తులో తదుపరి విద్యా ఖర్చులకు ఉపయోగపడుతుందని మరియు క్యాష్ ను ఎలా ఖర్చు పెట్టాలి అనే అవగాహన చిన్ననాటి నుండే ఏర్పడుతుంది. దాని వలన భవిష్యత్ జీవితము బంగారు బాట అవుతుందని తెలియపర్చారు.స్కూల్ ప్రిన్సిపాల్ బి.యన్. రెడ్డి మాట ఇట్టి కార్యక్రమములో స్కూల్ టీచర్స్, ఆఫీస్ సిబ్బంది పాటు 400 మంది విద్యారులు పాల్గొని అనూహ్యమైన మంచి స్పందన కనబరిచారు. ఇలా మన ఆదర్శ్ బ్యాంక్ ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికీ భవిష్యత్ మార్గాన్ని సూచిస్తూ ముందుకు వెళ్ళడానికి ఎల్లవేళల కృషి చేసే బ్యాంక్ అని పలువురు ప్రశంసించారు

## ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ ప్రారంభం..

❑సిద్ధిపేట మొయిన్ పుర, మెదక్ రోడ్డు సిద్దిపేట జిల్లా లో ది ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 30 వ బ్రాంచ్ ప్రారంభించారు. ముందుగా ఛైర్మన్ శ్రీ మదన గోపాల స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు

మనప్రజాప్రతి నిధి//సిద్దిపేట :ఈ కార్యక్రమములో బ్యాంకు ఛైర్మన్ మాట్లాడుత, ఈ బ్లాంకు ద్వారా చిన్న చిన్న వ్యాపారుల సైతం ఉన్నత ఆదాయ వంతులు గా మారడానికి ఈబ్యాంకు పూర్తి సహాయ న వా కా ం వ ు ు ల ు అందిచుచున్నదని చెప్పారు. ఈ బ్యాంకు 1998 సం౹౹లో మొదటి బ్రాంచిని జీడిమెట్ల, హైదరాబాద్ లో స్థాపించిన నాటి ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నది అని చెప్పారు. అన్ని వర్గాల ఖాతా దారులకు వారి యొక్క అవసరములకు అనుగుణంగా రుణాలు మంజూరు చేసి వారి యొక్క ఆర్థిక అభివృద్ధికి తోపాటు అందించున్న దని తెలిపారు. పొదుపు దారులకు, విశ్రాంతి ఉద్యోగులకు,సీనియర్ సిటిజెన్లకు ఆకర్షనాయమయిన వడ్డీ రేట్లతో వారి పొదుపు మొత్తములకు భద్రత కల్పిస్తుందని చెప్పారు. ఈ బ్యాంకు యొక్క 30 బ్రాంచీలు ఆదివారము కూడా పనిచేస్తాయి అని చెప్పారు. లాకరు సదుపాయం కలదు.ఈ 30వ బ్రాంచి ప్రారంభ కార్యక్రమములో బ్యాంకు ఛైర్మన్ శ్రీమదన గోపాల స్వామి, లక్ష్మీపార్వతి, మున్సిపల్ ఛైర్మన్ జంగేటి కనక రాజు ,



మున్సిపల్ వార్డు మెంబురు కాటం శేఖా రాణి రఘురామ్ , శివాజి గణేష్ , కాశీషం , ఎజియం కామినేని శ్రీనివాసరావు, బ్రాంచిమేనజర్ బోసాల కృష్ణకార్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి



మనప్రజాప్రతినిధి//రంగారెడ్డి జిల్లా: ప్రజావాణికి (87) ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (87) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 38, ప్రజాపాలన దరఖాస్తులు 10, పిడి హౌసింగ్-9, మొత్తం 87 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి నిర్వహించే గ్రామసభల గురించి మున్సిపాలిటీల వార్డుల్లో, గ్రామ పంచాయతీలలో ముందుగా ప్రజలకు తెలిసే విధంగా టామ్ టామ్ వేయించాలని సూచించారు. ఏమైన సమస్యలు ఎదురైతే సమాచారం అందించడానికి సంబంధిత శాఖల పరిధిలో కంట్రోల్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు. సంబంధితల శాఖలకు వచ్చిన సమస్యల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందించినట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయుటకు వీలవుతుందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది



## శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ సందర్శించిన సీసీఆర్ సభ్యులు

మనప్రజాప్రతినిధి//నాగర్కర్నూలు:నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం సింగోటం శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవో రంగా రావు, జూనియర్ అసిస్టెంట్ జైపాల్ రెడ్డిని సింగోటం టెంపుల్ దగ్గర కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ చారకొండ బాబు, వనపర్తి జిల్లా సిసిఆర్ మెంబర్ కురుమన్న దేవాలయ అధికారులను కలవడం జరిగింది. అనంతరం స్వీటు ఫలహారాల దుకాణాలను పరిశీలించడం జరిగింది. అక్కడ పరిసరాల పరిశుభ్రతపైన, స్వీటు ఫలహారాలు విక్రయించే తుకాలను, తక్కెడ, బాట్లను, తయారు చేసే స్థలాల్లో శుభ్రత గురించి, వారికి అవగాహన కల్పించడం జరిగింది. మరియు తూకాలలో తేడాలు ఎలా ఎలా చేస్తున్నారు అనే విషయాన్ని గమనించి ప్రజలకు వివరించి దుకాణం యజమానులకు కూడా వివరించడం జరిగింది. తక్కువ తూకాలతో వ్యాపారం చేస్తూ, భక్తులను మోసం చేస్తున్న స్వీటు దుకాణ యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇలాంటి మోసాలు మళ్ళీ పునరావృతం అయితే సంబంధిత అధికారులకు కంప్లైంట్ చేస్తామని వారికి అవగాహన కల్పించడం జరిగింది. హొటలలో అపరిశుభ్రత, వంట పాత్రలు, త్రాగునీరు, పరిసరాల శుభ్రత అవగాహన కల్పించడం జరిగింది. భక్తులకు ప్రజలకు ఎలాంటి నాణ్యత లేకుండా భోజనాలు టిఫిన్లు ఏర్పాటు చేసిన, ఎలాంటి హోరమైన కలుషితం చేసిన సంబంధిత అధికారులకు కంప్లీట్ చేస్తామని వారికి అవగాహన కల్పించడం. తలనీలలు( కేశఖండన ) భక్తుల దగ్గర అధిక డబ్బులు వసూలు చేయకూడదు అని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే తలనీలలో సమర్పించే భక్తులకు అవకాశం కల్పించాలని దేవాలయ అధికారులకు మరియు భక్తులకు అవగాహన కల్పించడం జరుగుతుంది.



## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మన ప్రజప్రతినిధి//పెద్దవూర: పెద్దవూర మండలం, పోతునూరు గ్రామం.. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్యాల యాదగిరి గారు ఇటీవల ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడటం వలన వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు..ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, పిండ్యాల కొండల్ రావు, పాక్స్ మాజీ డైరెక్టర్



పొదిల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తరి వెంకటయ్య, ఉప సర్పంచ్ జనార్ధన్ రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్, శ్రీకర్ నాయక్,లక్ష్మణ్ రావు,పెండ్యాల వెంకటేశ్వర రావు, చింతల అంజి,రెడ్డి యాదయ్య, పెండ్యాల వెంకటేశ్వర రావు, మద్దూరి శ్రీను, ఎలిజాల అంజి, ఈసం కొండల్, ముత్యాల రాజు, తరి నాగరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి

సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి: –సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి పొందిన శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థి రోహిణి విశాలాక్షి,ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక



శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థి ఇ.రోహిణి విశాలాక్షి సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించింది.ఉత్తమ ప్రతిభ కనబర్చి సత్యసాయి సేవా సమితి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రధమ బహుమతి సాధించిన శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థి రోహిణి విశాలాక్షి కి శుభాకాంక్షలు , అభినందనలు తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ పాల ప్రవీణ్ రెడ్డి,అధ్యాపకులు మరియు విద్యార్థులు.




# పేదలకు రగ్గులు పంపిణీ!

వేంసూరు//మనప్రజాప్రతినిధి : న్యూస్ వేంసూరు మండలం దుద్దేపూడి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు మిరియాల నాగరాజు చేసిన ఆర్థిక సాయతో సత్తుపల్లి కు చెందిన నవ చైతన్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల పరిధిలోని రంగారావు బంజర గ్రామానికి చెందిన 100 మంది దళిత,గిరిజన పేదలకు ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో:– నిర్వాహకులు గాదె నరసింహారెడ్డి,కిరణ్,సురేష్ పేదలు పాల్గొన్నారు.





# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పై

**సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపిన సిద్దిపేట జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మరియు రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు పద్మశ్రీ కూడా కలిసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని విన్నవించడం జరిగింది**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కేంద్రంలో కార్మిక కర్షక భవన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపిన సిద్దిపేట జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మరియు రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు పద్మశ్రీ కూడా కలిసి



ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని విన్నవించడం జరిగింది. దీనికిగాను వారు సానుకూలంగా స్పందించి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పొన్నమల్ల యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజమల్లు రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 60 శాతం రాజకీయ వాట దక్కాల్సిందే?

**-సిద్దిపేట కేంద్రంలో బీసీ గర్జన సభ ఏర్పాటు చేయబోతున్నాం**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్**

మనప్రజాప్రతినిధి//దుబ్బాక:దుబ్బాక పట్టణంలోని పెద్దమ్మ గుడి దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మిరుదొడ్డి మండలం నుంచి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల యువజన అధ్యక్షుడిగా అంజి ముదిరాజ్ ను ఎన్నుకున్నారు.దుబ్బాక పట్టణ బీసీ నాయకులు అందరితోని కూడా కలవడం జరిగింది.భవిష్యత్తులో రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు మూడు ప్రధాన పార్టీల్లో కూడా 60 టికెట్లను బీసీలకే కేటాయించాలని ప్రతిపాదన తీసుకొస్తా ఉన్నాం. ఫిబ్రవరిలో బీసీ గర్జన అనే సిద్దిపేటలో అనే వాదనతో సిద్దిపేట కేంద్రంలో బీసీ గర్జన సభ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. పదివేల మందితోని బీసీ గర్జన పెడతా ఉన్నాము. యువకులు, బీసీ నాయకులు అందరు కూడా పార్టీలకు అతీతంగా ఖచ్చితముగా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నాము భవిష్యత్తులో దుబ్బాక నియోజకవర్గం నుంచి దుబ్బాక మున్సిపాలిటీలో చెర్మన్ హెూదా కు ఓసిలకే



రిజర్వేషన్ ఇచ్చారు. బీసీలకు రానున్న ఎన్నికల్లో కూడా ఈసారి మున్సిపల్ చైర్మన్ పదవికి బీసీ రిజర్వేషన్ కేటాయించాలని కోరుతూ ఉన్నాం.బీసీలకే అధిక రిజర్వేషన్లు ఇవ్వాలని చైర్మన్ పదవి కూడా ఇవ్వాలని కోరారు. మండల స్థాయిలో స్థానిక ఎన్నికల్లో ఓపెన్ కేటగిరీలో కూడా బీసీలకే కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోయ రాములు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు తోగుట అనిల్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు,పవన్ కుమార్, శ్రీకాంత్, రాకేష్, పెంబర్తి భాస్కర్, పలువురు పాల్గొన్నారు

# పశు వైద్యశాల ప్రారంభించిన ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం:20-1-2025 సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు సీనియర్ నాయకులు ధనంజీవులనాయుడు శివశంకర్ రెడ్డి గ్రామ ఎక్స్ సర్పంచ్ శివశంకర్ రెడ్డి పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్ మండల



పార్టీ నాయకులు కృష్ణవేణి నాగేశ్వరరావు రమణ మునయ్య రాచేటి సుబ్రహ్మణ్యం గుణ యాదవ్ సదా శంకర్ నాయుడు సూరి నాయుడు సుధాకర్ రెడ్డి శంకర్ రెడ్డి శ్రీనివాసులు అధికారులైన వెటర్నరీ ఏడీ వెటర్నరీ డాక్టర్ శిల్పా రెడ్డి వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం పై భగ్గుమన్న రాజిరెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వం పై బీ ఆర్ ఎస్ చేస్తున్న అసత్య ఆరోపణలు బందు చేసుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు చూసి ఓర్వ లేక బీ ఆర్ ఎస్ చేస్తున్న అబద్దపు ప్రచారాలు మానుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం మీద సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆధారాలు లేని మాటల మాట్లాడుతు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ
- నాయకులు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న దుష్ప్రచారం మితిమీరిన మాటలు మాట్లాడుతున్నారు
- సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత మీకే దక్కింది.కమిషన్లతో కాంట్రాక్టులు చేసి రాష్ట్రాన్ని దివాలా గోరుతనం చేసిన ఘనత కూడా మీకే దక్కింది..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక ప్రభుత్వం మీద ఏదో ఒక సాకుతో ఇష్టం వచ్చినట్టు ఆధారాలు లేని మాటలను మాట్లాడుతూ కాలం గడుపుతున్న మీకు ఏమీ పాలుపోక నీచ రాజకీయానికి తెగబడడం రాజకీయాలకు విలువలు లేని మాట్లాడడం ఏమాత్రం సమంజసం కాదు.ప్రతిపక్ష హెూదా ఉన్న మీరు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మీ యొక్క హెూదాను హుందాతనన్నీ ప్రదర్శించాలని




కోరారు..ప్రభుత్వంలో ఎవరినైనా విమర్శించే ముందు బాధ్యతతో మాటలు మాట్లాడాలి .బాధ్యతరహితమైన సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడకూడదు.సభ్యత సంస్కారం కలిగి ఉండడం కూడా అవసరమని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని మీరు జీర్ణించలేకపోతూ ఇలాంటి నీచమైన ఆధారం లేని మాటలు మాట్లాడి విలువలు లేని రాజకీయాలు చేయడం మంచిది కాదని హెచ్చరించడం జరిగింది...ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోల్ రాజిరెడ్డి ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ ఎన్ ఎస్ యూ ఐ టౌన్ అధ్యక్షులు సాదుల సాయి ప్రతాప్ మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# కార్మికుల సమస్యలు పరిష్కరించండి

వేంసూరు//మనప్రజాప్రతినిధి :మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు వేంసూరు మండల ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని నిత్యవసర సరుకులు ధరలు పెరిగి కొనలేని పరిస్థితి ఏర్పడిందని కోడి గుడ్డు ధర మార్కెట్ రేటు కంటే మూడు రూపాయలు అదనంగా ఉందని అరకొర వేతనాలతో అవి కూడా సకాలంలో అందక బిల్లులు సకాలంలో అందక అనేక రకాల ఇబ్బందులు పడి వంట చేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన ప్రకారం 10000 జీతం పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లు సరుకులు బియ్యంతో పాటు గ్యాస్ సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జావ కాసి పోస్తున్న వాటికి ఎలాంటి బిల్లు రావట్లేదని ప్రత్యేక బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్




బిల్లులు ఎస్సీ ఎస్టీ బీసీ పేరుతో బిల్లులు చెల్లించడం వల్ల వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని బిల్లులో సమగ్రమైన సమాచారం లేకుండా అరకొరగావేసి చేతులు దులుపుకుంటున్నారని దీనిపై సమగ్ర లెక్కలు చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు .సమావేశంలో మహిళా సమాఖ్య డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి, కర్రి రాజమ్మ, పిల్లి బుచ్చాలు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి లోక వెంకటేశ్వరరావు, బింగి నగా వెంకటేశ్వరరావు, సామ్రాజ్యం ,లాల్ మహమ్మద్, సీతా మహాలక్ష్మి ,రాధమ్మ, సూరమ్మ నాగమణి కనకమ్మ మల్లమ్మ పుల్లమ్మ కోటయ్య ఇందిరా వరలక్ష్మి మంగ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత వారోత్సవాలు

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ : ప్రమాదాలు నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహనలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని శనివారం ఆయన స్థానిక బైపాస్ రోడ్ లో గల శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.18 సంవత్సరాల నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొంది వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం,ఎక్కడ పడితే అక్కడ రోడ్డు దాటడం,పరిగెత్తుకుంటూ, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో ఉంటూ, పరిగెత్తుకుంటూ, డివైడర్లు ఎక్కి దూకుతూ, వాహనాలు రద్దీగా ఉన్నచోట రోడ్డు దాటడం వలన పాదచారులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డుపై నడిచేవారు ఇటువంటి పొరపాట్లు చేయవద్దని సూచించారు. ఆగి ఉన్న భారీ వాహనాలు ముందు, వెనకనుంచి రోడ్డు దాటడం సమంజసం కాదన్నారు.డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం, రోడ్లు , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, స్వీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతానని,జిబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటుతానని, మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం పాలకొల్లు శ్రీనివాసరావు, అనిల్, విష్ణు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.






# నేరేడుచర్లలో మినీ బస్సు డిపో ఏర్పాటు చేయాలి

## -మంత్రి ఉత్తమ్ కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి

నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి :నేరేడుచర్ల మండల కేంద్రంలో మినీ బస్సు డిపో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయనాయుడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విజ్ఞప్తిచేశారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం దాటిపోయిందని హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనూ గడ్డిపల్లి ప్రాంతంలోనూ ఇంకా అనేక చోట్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడాన్ని హర్షిస్తున్నామని, కానీ నేరేడుచర్లకు ప్రత్యేకంగా ఎలాంటి కొత్త అభివృద్ధికి శంకుస్థాపన చేయలేదని కేవలం రోడ్ల వరకే పరిమితం అయ్యారని ఇటీవల కాలంలో కొత్త బస్ స్టేషన్లు బస్ డిపోలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారని అందులో భాగంగా నేరేడుచర్లలో మినీ బస్సు డిపో ఏర్పాటు చేసి ఈ నియోజకవర్గంతో పాటు సూర్యాపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తే ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యం అందరికీ అందుబాటులోకి వస్తుందని, ఉమ్మడి నేరేడుచర్ల మండలంలోని 90 శాతం గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని అలాంటప్పుడు ఉచిత బస్సు సౌకర్యం వల్ల మహిళలకు ఒరిగింది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. అలాగే పాలక వీడు మండలంలోని మహంకాళి గూడెం వద్ద కృష్ణా నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని తద్వారా పాలకవీడు మండలం తో పాటు నేరేడుచర్ల మండలం కూడా అభివృద్ధి చెందుతుందని నూతనంగా ఏర్పడ్డ పాలక వీడు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని ముఖ్యంగా పాలకవీడులో బస్ స్టేషన్ నిర్మించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు పాత్రికేయుల సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లపూడి ఉపేందర్ బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కిరణ్, సాయిబాబా పాల్గొన్నారు



# పీకేర్ క్రికెట్ టోర్నమెంట్

మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్ : సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్దా మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామం లో సచిన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గారి ఆధ్వర్యం లో నిర్వహించిన పీకేర్ 25వ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను మరియు ప్రైజ్ మనీ అందించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటాం అలానే క్రీడల వలన చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని ఎమ్మెల్యే అన్నారు మరియు గెలుపోటములు సహజం అని గెలిచాం అని ఆనందపడోద్దు ఓడిపోయం అని బాధ పడొద్దు అని ఎమ్మెల్యే అన్నారు ఇలాంటి మంచి టోర్నమెంట్ నీ నిర్వహించిన నిర్వహకులకు ఎమ్మెల్యే అభినందించారు అనంతరం ఎమ్మెల్యే విజేతలుగా నిలిచిన కరాస్ గుత్తి గ్రామ వీర హనుమాన్ టీం విజేతలకు మొదటి బహుమతిగా 21000 వెయిలా రూ మరియు రెండవ బహుమతి 11000 రూపాయలను బహుమతిగా అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగా రెడ్డి,నాగేందర్ రావ్ పాటిల్,శ్రీకాంత్ ఛైర్మెన్,సోపన్ రావు,గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్ లు సంగాన్న న్యాయవాది,నారాయణన్ జాదవ్,జీవన్ రాథోడ్, విజేందర్ రెడ్డి,వీర రెడ్డి, అంబ్రేష్,దత్తు మెత్రి,సంగప్ప, రాఘు, ,పెద్ద ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు





# తొండ హైస్కూల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి : తొండ హైస్కూల్లో ఒక స్మిత తనిఖీ చేసినారు ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ పిల్లలకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు విద్యార్థులు చాలా చక్కగా చదివి తిరుమలగిరిలో 300 కోట్ల వ్యవధితో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది పిల్లలు చేరి ఉన్నంత చదువు చదువుకొని ఎన్నో రంగాల్లో పాల్గొనాలి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె శాంతయ్య తిరుమలగిరి ప్రిన్సిపాల్ దామెర శ్రీనివాసులు మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి రాములు మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ అధ్యక్షుడు కే అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంల నాగయ్య వి సమ్మయ్య వెంకన్న యాకన్న ఈ కార్యక్రమంలో తదితరులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

# మిడ్ డే మీల్స్ కార్మికుల ధర్నా

సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి :ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్నం భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో గల మండల విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట సోమవారం తమకు 18 వేలు చొప్పున వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు.విద్యాశాఖాధికారి నక్కా రాజేశ్వరరావు కు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో:- రామకృష్ణ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# తక్షణమే వర్గీకరణ అమలు చేయాలి!

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి :దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు అమలు పరచాలని కోరుతూ సత్తుపల్లి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏమార్పీస్ జిల్లా నేత ఇస్నేపల్లి అశోక్ అన్నారు.సీపీఎం,సీపీఐ,తెలుగుదేశం పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.



# నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి కి ప్రజలందరికీ ధన్యవాదాలు




మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసరనాగారం: మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ లో ఛైర్మన్ చంద్ర రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో మొత్తం 3 కోట్ల 80 లక్షల రూపాయలతో 20 వార్డుల్లో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు తీర్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపల్ అభివృద్ధికి ఈ 5 సంవత్సరాలలో కాలంలో సహకరించిన కౌన్సిలర్స్ మరియు నాగారం , రాంపల్లీ పట్టణ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియచేసారు.ఈ సమావేశంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్ ,మరియు కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ వెంకటస్వామి మరణం

మనప్రజాప్రతినిధి//మెదక్ చేగుంట:మెదక్ జిల్లా కొర్విపల్లి గ్రామానికి చెందిన రిటైర్ వెటర్నరీ డాక్టర్ వెంకట స్వామి గుండె పోటుతో కనుమూశారు,అతను తూప్రాన్, చేగుంట, చిన్న శంకరంపేట్, వెల్దుర్తి, మెదక్ మండలలో వెటర్నరీ డాక్టర్ గా విధులు నిర్వహించి ఎంతో మంది మన్ననలు పొందినారు అతను అంటే మండలలో ని ఆయా గ్రామాలలో ప్రజలకు ఎంతో అభిమానం అని, అతను ప్రేమతో, జంతువులకు సేవ లందిచారని అతని మరణం జిర్ణించు కోలేనిది అని అతని జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా మదిలో ఉంటాయని ఆయా మండల ప్రజలు తెలిపారు, అతని ఆత్మకుశాంతి చేకూరాలనిఅన్నారు,,వారి కుమారుడు , సీనియర్ అసిస్టెంట్ గా, (శ్రీనివాస్,) చేగుంట మండలంలో, విధులు నిర్వహిస్తున్నారు,



# సమాచార కమిషనర్లను నియమించాలి

## - నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ :సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్ లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్లో ఉండడం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు అని రవి రాజ రాథోడ్ అన్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడా లేవు. మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు.ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం పెంపొందించడానికి, అవినీతిని అరికట్టడానికి కేంద్రం సమాచార హక్కు చట్టాన్ని తెచ్చిందని రవి రాజ రాథోడ్ తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న విచ్చలవిడి అవినీతికి అడ్డుకట్టవేయడానికి సమాచార కమిషనర్లను నియమించాలన్నారు. ఇందు కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కు చట్టం అమలు తీరు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.



# బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో

మనప్రజాప్రతినిధి// ఎల్లారెడ్డిపేట:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో తేదీ-20-01-2025 సోమవారం రోజున మధ్యాహ్నం 2:00 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు షేక్ సాబేరా బేగం గౌస్, అధ్యక్షతన మార్కెట్ కమిటీ యొక్క సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం రాచర్లగుండారం గ్రామంలో,వ్యవసాయ ఉత్పత్తులు తడవకుండా భద్రపరచుకోవడానికి గోదాం నిర్మాణం చేయుటకు స్థలం కేటాయింపు కోసం మరియు అలాగే మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు, ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట్ సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు పొన్నాల తిరుపతిరెడ్డి, దారవత్ గణపతి ,గుల్లపల్లి లక్ష్మారెడ్డి, గంట చిన్న లక్ష్మి, మర్రి నారాయణరెడ్డి, చిట్టి బాలయ్య, మేడిపల్లి రవీందర్, కొంగరి కృష్ణారెడ్డి, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, సుడిది రాజేందర్, మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు



# లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగాలి

మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :మెదక్ జిల్లా చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగాలని అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయంగా ఇందిరమ్మండ్ల తప్పిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో నెలకొన్న అపోహలు అనుమానాలను గ్రామసభల ద్వారా నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. పక్షపాతాలు లేకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, మండల యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//నారాయణ ఖేడ్: నారాయణ ఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మండల కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటిని శంకుస్థాపన చేసిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి ఒక్కరికి ఇండ్లను అందించే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు మొదటగా స్థలం ఉన్న వారికి 5 లక్షలతో విడుతల వారీగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుంది అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, హనుమా%శీ%డ్లు కౌన్సిలర్లు,మరియు తహేర్ మండల అధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, సంగన్న న్యాయవాది,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు





# ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభం

**-జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ శివాజి నాగర్ లో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభం మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కారింగుల శంకర్ గౌడ్**

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11వ శివాజీ నగర్ లో 5 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవానికి డివిజన్ కార్పొరేటర్ లక్ష్మి కృష్ణ గౌడ్ ఆహ్వానం మేరకు మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్త హాజరై సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మేయిర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు నాయకులకు శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసిన కృష్ణ గౌడ్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేణు, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, బాచుపల్లి రమేష్ చారి, బస్తీవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కి వినతిపత్రం

**-రాష్ట్ర ఓబిసి మోర్చా మరియు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా రంగుల శంకర్**

మన ప్రజాప్రతినిధి//మేడ్చల్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజాదర్బార్ లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారిని కలిసి జవహర్ నగర్ లో ప్రభుత్వ సర్వే నెం 704 మరియు 706 ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం కోసం కేటాయించిన 5 ఎకరాల స్థలానికి వెంటనే కట్టుదిట్టమైన భద్రత పరమైన ఫెన్సింగ్ బౌండ్రిని ఏర్పాటు చేసి, తొలగించిన క్రీడా మైదాన బోర్డును ఏర్పాటు చేయాలని, ప్లే గ్రౌండ్ అభివృద్ధి చేసి యువ క్రీడాకారులకు ఉపయోగపడేలా చేయాలని ప్రజాదర్బాల్లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అడిషనల్ కలెక్టర్ అయిన విజయేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మీరు వెంటనే ఆ క్రీడా మైదాన స్థలాన్ని ఆటలు ఆడే విధంగా ఉపయోగించుకోవాలని , ఎవరైనా వచ్చి అభ్యంతరం తెలియజేస్తే మాకు రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని చెప్పడం జరిగింది.జవహర్ నగర్ లోని ప్రభుత్వం సర్వేనెంబర్ 704, మరియు 706 ఆట స్థలం కోసం కేటాయించి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం సూచిక బోర్డు మాయం చేసిన విషయంలో తక్షణమే విచారణ చేపట్టి కారకులను శిక్షించి క్రీడ స్థలాన్ని కాపాడలని.గత 2020 సంవత్సరంలో జవహర్ నగర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇదే ఆట స్థలం విషయంలో పలుమార్లు అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు గారికి మరియు అప్పటి తాసిల్దార్ గౌతం కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2020లో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించగా టిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు మరియు అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు అదే కేటాయించిన స్థలంలో క్రీడా మైదానం సూచిక బోర్డులు సైతం మాయం చేశారు. మరియు అక్కడ దర్జాగా నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నారు.30సంవత్సరాలుగా 6000 పైచిలుకు ఎకరాల్లో దాదాపు 3 లక్షల జనాభా నివసించే జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటివరకు కనీసం ఒక పార్కు మరియు ఆటస్థలం లేకపోవడం అత్యంత దారుణం అందున ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేయలేక కనీసం కాపాడలేని ఏమాత్రం చిత్తశుద్ధి లేని ఇక్కడ రాజకీయ వ్యవస్థ మరియు అధికార వ్యవస్థ ఉండడం నిజంగా సిగ్గుచేటు.ఈ విషయంలో అధికార ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే స్పందించి సమగ్రమైన విచారణ జరిపించి ఐదు ఎకరాల క్రీడా స్థలాన్ని కాపాడే విధంగా తగు చర్యలు తీసు కోవాలని.లేని ఎడల రాష్ట్ర బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ, లక్ష్మీ రెడ్డి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు, మహేష్ గౌడ్ సెక్రటరీ, కే శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాస్ గౌడ్, రాహుల్ సింగ్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, నోముల సాయినాథ్, బాలకృష్ణ, భాను ప్రకాష్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ లో పర్యటించిన ఎంపీ ,ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధితెలుగుదినపత్రిక ఉప్పల్మల్లాపూర్ : ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ఎఫ్సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టీఎస్ఐఐసి కీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ గారిని కలవగా ఆయన సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారితో కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల తో మాట్లాడి స్థలం లో కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ , శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంబిసి చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు



# ట్రాఫిక్ అవేర్నెస్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్ నాచారం: ఉప్పల్ నియోజకవర్గం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్ట్ ఆఫ్ చిల్డ్రన్ పార్క్ ని రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గార్లతో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎంఎల్ఏ బండారిలక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, డిపిఎస్ చైర్మెన్ మల్క కొమురయ్య , మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ వాణిదేవి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం డిప్యూటీ మేయర్ మూత శ్రీలత శోభన్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పల్లవి స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

